

కూలీలతో మాట్లాడుతున్న ఎంపీడీవో

బడుగుల ఆత్మబంధువు అంబేడ్కర్

» స్పీకర్ ప్రసాద్‌కుమార్

వికారాబాద్, ఏప్రిల్ 14(ఆంధ్రజ్యోతి): రాజ్యాంగ ప్రదాత, దళిత, గిరిజన, బడుగు బల హీన వర్గాల ఆత్మబంధువు భారతరత్న భీంరావు అంబేడ్కర్ అని అసెంబ్లీ స్పీకర్ జి.ప్రసాద్‌కుమార్ అన్నారు. సోమవారం అంబేడ్కర్ జయంతి సందర్భంగా వికారాబాద్‌లో గల అంబేడ్కర్ విగ్రహానికి స్పీకర్, కలెక్టర్, ఎస్పీలు పూల మాలలు నివాళులర్పించారు. అనంతరం స్పీకర్ మాట్లాడుతూ.. మహనీయుల స్ఫూర్తితో సామాజిక బాధ్యతతో ప్రజలు నడుచుకోవాలన్నారు. రాజ్యాంగమే దేశానికి, ప్రజలకు రక్ష అని, అంబేడ్కర్ రాసిన రాజ్యాంగాన్ని పరిరక్షించుకునే బాధ్యత మనందరిదన్నారు. రాజ్యాంగ హక్కులతో మనం ఎలా స్వేచ్ఛగా బతుకున్నామో భవిష్యత్తు తరాలకు తెలియజెప్పాలని సూచించారు. అంబేడ్కర్ ఒక పేరు కాదని, ఆయన ప్రజల జీవనరేఖ, దళిత బడుగుల జీవితాల్లో వెలుగు నింపిన సూర్యుడని అన్నారు. కలెక్టర్ ప్రతీక్‌జైన్ మాట్లాడుతూ.. మహనీయులను ఆదర్శంగా తీసుకొని సమాజసేవలో ముందుండాలన్నారు. భిన్నత్వంలో ఏకత్వాన్ని సాధించేలా రాజ్యాంగాన్ని రచించిన మేధావి బి.ఆర్.అంబేడ్కర్ అని కొనియాడారు. చిన్నతనంలో వివక్షకు గురై తన లాంటి బాధలు భవిష్యత్తు తరాలకు రాకుండా రాజ్యాంగ రచన చేసిన గొప్పవ్యక్తి అంబేడ్కర్ అన్నారు. కార్యక్రమంలో చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య, ఎస్పీ నారాయణరెడ్డి, అదనపు కలెక్టర్ లింగ్యానాయక్, మాజీ ఎమ్మెల్యే ఎం.ఆనంద్, ఆర్డీవో వాసుచంద్ర, ఎస్సీడబ్ల్యూవో మల్లేశం, ఉత్సవ కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు రమేష్, పెద్ది అంజి, డీసీసీబీ డైరెక్టర్ కిషన్‌నాయక్, నాయకులు శుభప్రద్, రాజశేఖర్‌రెడ్డి, వడ్లనందు, మహిపాల్‌రెడ్డి, సత్యనారాయణ, సుధాకర్‌రెడ్డి, గోపాల్, భీమయ్య, శంకర్, అనంతయ్య, అశోక్, కృష్ణయ్య, రాములు, సురేష్ పాల్గొన్నారు.

ప్రజాసంక్షేమానికి కట్టుబడిన ప్రభుత్వం

రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమానికి కట్టుబడి ఉందని స్పీకర్ ప్రసాద్‌కుమార్ అన్నారు. వికారాబాద్‌లోని క్యాంప్ కార్యాలయంలో 22మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీముబాకర్ చెక్కులను పంపిణీ చేశారు. ఆర్డీవో వాసుచంద్ర, తహసీల్దార్ లక్ష్మీనారాయణ, నాయకులు కిషన్‌నాయక్, రాజశేఖర్‌రెడ్డి, జాఫర్ పాల్గొన్నారు.



అంబేడ్కర్ విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న స్పీకర్ ప్రసాద్‌కుమార్

ముమ్మరంగా ఉపాధి పనులు

కులకచర్ల, ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి): మండలంలో ఉపాధి పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. ఎండలు అధికం కావడంతో ఉదయమే కూలీలు పనులు చేస్తున్నారు. ఉమ్మడి మండలంలోని 44 గ్రామాల్లోని పొలాల్లో భూమి చదును, నీటి నిల్వ పనులు చేపడుతున్నారు. రోజుకు సగటున ఉపాధి పనుల్లో 5,200మంది కూలీలు పాల్గొంటున్నట్లు ఈసీ చంద్రశేఖర్ తెలిపారు. వారం రోజుల్లోనే కూలీల బ్యాంకు ఖాతాల్లో డబ్బులు జమ చేస్తున్నామన్నారు.

పనులను పరిశీలించిన ఎంపీడీవో

మర్పల్లి: మండలంలోని పట్లూర్‌లో ఉపాధి పనులను ఎంపీడీవో రాజమల్లయ్య పరిశీలించారు. పని కావాలని అడిగిన ప్రతీ వ్యక్తికి ఉపాధి కల్పించాలని సూచించారు.

ఆప్షన్ల గందరగోళం

» రేపటితో జీపీవో పోస్టు దరఖాస్తులకు ఆఖరు

తాండూరు, ఏప్రిల్14(ఆంధ్రజ్యోతి): గ్రామ పరిపాలన అధికారి(జీపీవో)గా పాత వీఆర్వో, వీఆర్ఏలను రెవెన్యూ శాఖలోకి తీసుకునేందుకు ప్రభుత్వం ఇచ్చిన ఇచ్చిన ఆప్షన్‌పై గందరగోళం నెలకొంది. ఈ నెల 16న సాయంత్రం 5గంటలలోపు ఆన్‌లైన్, ఆఫ్‌లైన్‌లో దరఖాస్తులకు గడువుంది. మాతృ శాఖలోకి వెళ్లేందుకు పాత వీఆర్వో, వీఆర్ఏలు ఆప్షన్ ఇచ్చారు. అయితే జీవో నం.129లోని జీరో సర్వీసు, రాత పరీక్ష అంశాలపై వెనుకడుగు వేస్తున్నారు. ఇన్నాళ్ల సర్వీసును లెక్కలోకి తీసుకోం అని జోవోలో పేర్కొన్నారు. పరీక్ష లేకుండా రెవెన్యూ శాఖలోకి తీసుకోవాలని ఉద్యోగులు డిమాండ్ చేస్తున్నారు. గత ప్రభుత్వం తమను ఇతర శాఖలోకి పంపి అన్యాయం చేసిందని, ఈ సర్కారు సర్వీసు, రాత పరీక్షతో మెలిక పెట్టిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అయితే ఓ సంఘం నాయకులు మాత్రం.. 'ఆప్షన్లు ఇవ్వండి. సర్వీసు గురించి ప్రభుత్వంతో చర్చిద్దాం.' అని పేర్కొంటున్నారు. ఇప్పుడున్నఉద్యోగంలోనే ఉందామా? లేదా రెవెన్యూ శాఖలోకి వెళ్లేందుకు నిబంధనలకు ఒప్పుకుందామా? అనే గందరగోళ పరిస్థితుల్లో ఉద్యోగులున్నారు. ఇన్నేళ్ల సర్వీసును కోల్పోతే అదనంగా వచ్చే ఫలితం ఏమీ ఉండదని ఆలోచిస్తున్నారు. ఈ నేపథ్యంలో జీపీవో పోస్టులకు ఎంత మంది ఆప్షన్లు ఇస్తారో చూడాల్సి ఉంది. వీరికి ప్రభుత్వం 9 రకాల విధులను రూపొందించింది.



కోర్కెలు తీర్చే 'భద్రేశ్వరుడు

నేటి నుంచి బ్రహ్మోత్సవాలు

తెలుగు, కన్నడిగుల సమ్మేళనం

19న రథోత్సవం, 20న లంకాదహనం

6

అగ్ని ప్రమాదం సంభవిస్తే జరిగే నష్టం పూడ్చలేనిది. ఇతర కాలాలతో పోలిస్తే వేసవిలో ఈ ప్రమాదాలు ఎక్కువ జరుగుతుంటాయి. అగ్గికి ఎండ తోడై ప్రమాద తీవ్రత, నష్టం భారీగా ఉంటాయి. అగ్ని ప్రమాదాల నివారణకు ప్రజల అప్రమత్తత, జాగ్రత్తలే ముఖ్యం. ప్రమాదం చోటుచేసుకున్న తరువాత స్పందించే కంటే అగ్ని ప్రమాదాలు జరగకుండా చూసుకోవాలి. గృహాలు, ఫ్యాక్టరీలు, వస్త్ర దుకాణాలు, ఇతర షాపులు.. ఇలా పలుచోట్ల అగ్ని ప్రమాదాలు సంభవిస్తున్నాయి. ఏటా ఏప్రిల్ 14 నుంచి 20వ తేదీ వరకు అగ్ని మాపక వారోత్సవాలను నిర్వహిస్తున్నారు. ఫైర్ యాక్సిడెంట్ల నివారణపై అధికారులు, సిబ్బంది ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నారు.





నిర్లక్ష్యం చేస్తే బుగ్గే..

» అగ్ని ప్రమాదాలతో మిగిలేది బూడిదే..
» అవగాహనతోనే ఫైర్ యాక్సిడెంట్ల నివారణ
» మొదలైన అగ్ని మాపక వారోత్సవాలు



వికారాబాద్‌లోని అగ్నిమాపక కేంద్రం

వికారాబాద్, ఏప్రిల్ 14(ఆంధ్రజ్యోతి ప్రతినిధి/వికారాబాద్):అగ్ని ప్రమాదాల నివారణకు తగిన జాగ్రత్తలు తీసుకోకుంటే భారీ ఆస్తి, ప్రాణ నష్టం వాటిల్లే ప్రమాదం ఉంది. ఎండా కాలంలో అగ్ని ప్రమాదాల ముప్పు మరింత ఎక్కువగా ఉంటుంది. అగ్ని ప్రమాదం జరిగినప్పుడు హడావిడి చేసే ఉన్నతాధికారులు.. ప్రమాదాల నివారణకు జాగ్రత్తలపై ప్రజలకు మరింత అవగాహన కల్పిస్తే నష్టాన్ని కొంతైనా తగ్గించొచ్చు. వివిధ శాఖల పని తీరుపైన సమీక్షించే ఉన్నతాధికారులు అగ్ని ప్రమాదాల నివారణపై మాత్ర పెద్దగా పట్టించుకోవడం లేదు. ఎండా కాలంలో గృహాలు, వ్యాపార, వాణిజ్య సముదాయాలు, పరిశ్రమలు, పొలాలు, అడవుల్లో అగ్ని ప్రమాదాలకు అవకాశం ఉంది. అయితే జాగ్రత్తలపై చాలా మందికి అవగాహన లేదు. కొన్నిసార్లు నిర్లక్ష్యం వల్ల కూడా ఫైర్ యాక్సిడెంట్లు సంభవిస్తున్నాయి.

అగ్గి రాజుకుంటుందిలా...

అగ్ని ప్రమాదాలు వేడి, ఇంధనం, గాలితో జరుగుతాయి. విద్యుత్ షార్ట్‌సర్క్యూట్లతోనూ ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. డీజిల్, పెట్రోల్,

మిగతా 8వ పేజీలో...

ఎక్కడా మంటలంటించొద్దు



ప్రజల్లో చైతన్యంతోనే అగ్ని ప్రమాదాల నివారణ సాధ్యం. అగ్ని ప్రమాదాలు వేసవిలోనే ఎక్కువగా జరుగుతాయి. నాణ్యమైన విద్యుత్ తీగలు వేసుకోవాలి. రోడ్ల పక్కన ఇతర బహిరంగ ప్రదేశాల్లో చెత్తకాల్చితే ఎండ తాకిడికి అగ్ని ప్రమాదాలు జరుగుతాయి. ఎక్కడా మంటలు పెట్టొద్దు. ప్రమాద సమాచారం అందిన వెంటనే చేరుకొని మంటలార్పే ప్రయత్నం చేస్తున్నా.. ప్రజల నుంచి పూర్తి సహకారం అవసరం. ఎవరికి వారు అగ్ని ప్రమాద నిరోధక వ్యవస్థను ఏర్పాటు చేసుకోవాలి.

- టి.పూర్ణచందర్, జిల్లా ఫైర్ అధికారి, వికారాబాద్

సంవత్సరాల వారీగా జరిగిన అగ్ని ప్రమాదాల వివరాలు

సంవత్సరం	మొత్తం కాల్స్	నష్టం విలువ	కాపాడిన ఆస్తుల విలువ
2022	154	రూ.4,17,11,000	రూ.4,32,76,500
2023	146	రూ.3,37,87,642	రూ.4,12,18,000
2024	147	రూ.3,04,21,500	రూ.5,55,11,000
2025	91	రూ.1,30,94,000	రూ.2,76,25,000

(జనవరి నుంచి ఏప్రిల్ 14 వరకు)



నారాయణరావును కలిసిన ప్రభుత్వ చీఫ్ విప్ మహేందర్‌రెడ్డి

మాజీ ఎమ్మెల్యేతో చీఫ్ విప్ భేటీ

బషీరాబాద్, ఏప్రిల్ 14(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్‌రెడ్డి సోమవారం తాండూరు మాజీ ఎమ్మెల్యే ఎం.నారాయణ రావుతో భేటీ కావడంపై బషీరాబాద్‌లో చర్చనీయాంశమైంది. బషీరాబాద్‌లో కొత్తగా నిర్మించిన ధర్మశాస్త్ర అయ్యప్పస్వామి ఆలయంలో జరిగిన పడిపూజకు మహేందర్‌రెడ్డి హాజరయ్యారు. అనంతరం మహేందర్‌రెడ్డి బషీరాబాద్‌లోని నారాయణరావు నివాసానికి వెళ్లి మర్యాదపూర్వకంగా కలిశారు. ఒకరినొకరూ యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. చాలా రోజుల తర్వాత ఇద్దరు నేతలు కలిసి మాట్లాడుకోవడం కాంగ్రెస్ శ్రేణులు, కార్యకర్తల్లో ఆసక్తిని రేపింది. అనంతరం హైదరాబాద్‌లోని నివాసంలో కలుస్తానని చెబుతూ మహేందర్‌రెడ్డి వెళ్లిపోయారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో తన తనయుడిని బషీరాబాద్ మండల బరిలో దింపాలనే యోచనలో మహేందర్‌రెడ్డి ఉండొచ్చనే గుసగుసలు వినిపించాయి. కొంత కాలంగా పార్టీ శ్రేణుల్లోనూ ఈ చర్చ నడుస్తుండడం గమనార్హం.

భూ భారతి పోర్టల్ ప్రారంభాన్ని వీక్షించిన రైతులు



కీసరలో భూ భారతి ప్రారంభోత్సవాన్ని వీక్షిస్తున్న అధికారులు, రైతులు

కీసర ఏప్రిల్14(ఆంధ్రజ్యోతి): భూ భారతి పోర్టల్ ఆవిష్కరణ కార్యక్రమాన్ని మేడ్చల్ జిల్లా ఉన్నతాధికారులు, రైతులు వీడియో కాన్ఫరెన్స్‌లో వీక్షించారు. సోమవారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రారంభించిన ఈ పోర్టల్‌ను అధికారులు, రైతులు మేడ్చల్, కీసర, శామీర్‌పేట, ఘట్‌కేసర్, మూడుచింతలపల్లి మండలాల్లో రైతుల వేదికల్లో వీక్షించారు. భూసమస్యల శాశ్వత పరిష్కారానికి రూపొందించిన కొత్త ఆర్ఓఆర్ భూ భారతి చట్టాన్ని రైతులందరికీ తెలియజేసేలా రెవెన్యూ అధికారులు కృషి చేయాలని ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి, రెవెన్యూ శాఖ మంత్రి ఇచ్చిన సందేశాలను రైతులు, అధికారులు వీక్షించారు. భూ సమస్యలపై రెవెన్యూ అధికారులు గ్రామాలకు వచ్చి సదస్సులు నిర్వహిస్తారని, కలెక్టర్లు భూభారతి చట్టంపై అవగాహన కల్పించేలా చూడాలని సీఎం పేర్కొన్నారు. రెండు రోజుల తర్వాత గ్రామాలకు రెవెన్యూ యంత్రాంగం వస్తుందని, రైతులు చెప్పే సమస్యలను భూ భారతి పోర్టల్ ద్వారా పరిష్కరిస్తుందన్నారు. పోర్టల్ ప్రయోజనాలను జూన్ 2న రాష్ట్ర ప్రజలందరికీ తెలియజేస్తామని చెప్పారు.



యాచారం మండలం కుర్మిద్దలో వడగండ్ల వానకు నేలరాలిన మామిడి కాయలు



వడగండ్ల వాన

దెబ్బతిన్న వరి పంట.. నేలరాలిన మామిడి



తలకొండపల్లి: చంద్రధనలో వర్షానికి నేలరాలిన వరి గింజలు

తలకొండపల్లి/యాచారం, ఏప్రిల్14 (ఆంధ్రజ్యోతి): వడగండ్ల వాన రైతులకు కన్నీటిని మిగిల్చింది. ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కురిసిన అకాల వర్షం పంటలను తీవ్రంగా దెబ్బతీసింది. తలకొండపల్లి మండలం చంద్రధన, రాంపూర్, బదునాపూర్ గ్రామాలలో సోమవారం వడగండ్ల వర్షం కురిసింది. ఈదురు గాలులకు వరి, మామిడి పంటలు దెబ్బతిన్నాయి. పొలాల్లో వడ్లు, తోటల్లో మామిడి కాయలు రాలిపడ్డాయి. అదేవిదంగా ఆమనగల్లు పట్టణంతో పాటు మండలంలోని పలు గ్రామాలలో కూడ మోస్తారు వర్షం కురిసింది. వర్షానికి అంతర్గత రోడ్లు జలమయమయ్యాయి. యాచారం మండలంలోని నందివనపర్తి, నజ్దిక్‌సింగారం, మేడిపల్లి, నానక్‌నగర్, తాటిపర్తి, కుర్మిద్ధ, చౌదర్‌పల్లి గ్రామాలలో గంటపాటు మోస్తరు వర్షం కురిసింది. ఈదురు గాలులతో పాటు వడగండ్లు పడ్డాయి. దీంతో గున్‌గల్, మాల్ గ్రామాల్లోని మామిడితోటలలో కాయలు నేలరాలాయి. మండలంలో సుమారు రూ. 3లక్షల మేర నష్టం వాటిల్లిందని రైతులు చెప్పారు.



కులకచర్ల: పిడుగు పడి మృతిచెందిన ఆవులు

పిడుగుపాటుకు రెండు ఆవుల మృత్యువాత

కులకచర్ల : వికారాబాద్ జిల్లా చౌడాపూర్ మండలం టాకిర్యనాయక్ తండాలో పిడుగుపడి రెండు ఆవులు మృతిచెందాయి. తండాకు చెందిన పార్వతమ్మ సోమవారం మధ్యాహ్నం ఎండ ఉందని తన పొలం వద్ద చెట్టు కింద రెండు ఆవులు కట్టేసింది. సాయంత్రం ఉరుములతో చిన్నపాటి వర్షం కురిసింది. చెట్టు సమీపంలో పిడుగు పడింది. దీంతో రెండు ఆవులు మృతిచెందాయి. ఆవుల మృతితో పార్వతమ్మ కన్నీరుమున్నీరయింది. ఆవుల విలువ రూ.1.2లక్షలు ఉంటుందని, ప్రభుత్వం ఆదుకోవాలని కోరింది. అలాగే కులకచర్ల మండలం ఇప్పాయిపల్లిలో కొబ్బరిచెట్టుపై పిడుగుపడి చెట్టు అంటుకుంది. మంటలు చెలరేగాయి. ఈ ఘటనలో ఎవరికీ ప్రమాదం జరగలేదు.

ఉత్తమ సేవలకు గుర్తింపు

ప్రత్యేక కథనం 3

ఆదర్శ పంచాయతీలుగా తిమ్మాయిపల్లి, అంకిరెడ్డిపల్లి, కోకట్, ముచ్చింతల్

ఎంపిక చేసిన కేంద్ర పంచాయతీరాజ్ శాఖ

అధికారులు, ప్రజాప్రతినిధుల సమన్వయంతో వసతుల కల్పన

పల్లె పాలనను అభినందించిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు



అంకిరెడ్డిపల్లి గ్రామం

7

ఉమ్మడి జిల్లాలోని పలు గ్రామాలను కేంద్ర ప్రభుత్వం ఆదర్శ గ్రామాలుగా ప్రకటించింది. 2023-24కు ప్రగతి ఆధారంగా కేంద్ర పంచాయతీ రాజ్ శాఖ స్కోరింగ్ ఇచ్చి ఆదర్శ గ్రామాలను వెల్లడించింది. "గ్రామాల్లో అభివృద్ధి, పేదరిక నిర్మూలన, జీవనోపాధి పెంపు, ఆరోగ్యం, చిన్నారులకు సౌకర్యాల కల్పన, అంగన్‌వాడీ సేవలు, శుద్ధమైన తాగునీటి సదుపాయం, పారిశుధ్యం, పచ్చదనం, వసతుల కల్పన, మహిళా స్వాలంబన, సామాజిక భద్రత, మహిళానుకూల విధానాలు.." అనే తొమ్మిది అంశాల ఆధారంగా స్కోరింగ్ ఇచ్చారు. ఈ అంశాల్లో రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం ముచ్చింతల్, మేడ్చల్ జిల్లా కీసర మండలం తిమ్మాయిపల్లి, అంకిరెడ్డిపల్లి, యాలాల్ మండలం కోకట్ పంచాయతీలు ఉత్తమ స్కోర్ సాధించాయి.

రామలింగేశ్వరుడికి రుద్రాభిషేకం

ప్రముఖ శైవక్షేత్రమైన కీసరగుట్టలోని భవానీ శివదుర్గ సమేత రామలింగేశ్వరస్వామికి సోమవారం మహన్యాస పూర్వక రుద్రాభిషేకం నిర్వహించారు. సెలవు రోజు కావడంతో భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి స్వామి వారిని దర్శించుకున్నారు.

కీసర, ఏప్రిల్ 14(ఆంధ్రజ్యోతి)



రామలింగేశ్వర స్వామికి రుద్రాభిషేకం నిర్వహిస్తున్న భక్తులు

సన్నబువ్వతో నిరుపేదల్లో ఆనందం

● షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

కొత్తూర్, ఏప్రిల్ 14(ఆంధ్రజ్యోతి): సన్న బియ్యం పథకంతో నిరుపేదల కళ్లల్లో ఆనందం కనిపిస్తోందని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. అంబేడ్కర్ జయంతిని పురస్కరించుకొని కొత్తూర్ ఎస్సీ కాలనీలో దళితుడు గాలిగాని చంద్రకళఇస్తారి ఇంట్లో సన్నబియ్యంతో వండిన భోజనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా సీఎం రేవంత్‌రెడ్డి తెలంగాణలో సన్న బియ్యం పథకం ప్రవేశపెట్టి చరిత్ర సృష్టించారని అన్నారు. సన్న బియ్యంపై ప్రతిపక్షాలు పనిగట్టుకొని తప్పుడు ప్రచారం చేస్తున్నారని, వారికి ప్రజలు తగిన గుణపాఠం నేర్పక తప్పదన్నారు. షాద్‌నగర్ మాజీ ఎమ్మెల్యే చౌల్లపల్లి ప్రతాప్‌రెడ్డి, మున్సిపల్ కమిషనర్ బాలాజీ, మాజీ ఎంపీపీ శివశంకర్‌గౌడ్, కాంగ్రెస్ మున్సిపల్, మండల శాఖల అధ్యక్షుడు జె.సుదర్శన్‌గౌడ్, హరినాథ్‌రెడ్డి, మాజీ సర్పంచ్ జగన్, ఎస్సీసెల్ షాద్‌నగర్ నియోజకవర్గ అధ్యక్షుడు సురేందర్, ఎమ్మె సత్తయ్య పాల్గొన్నారు.



ఎస్సీ కాలనీలోని ఇంట్లో భోజనం చేస్తున్న ఎమ్మెల్యే శంకర్, మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి

కోర్కెలు తీర్చే 'భద్రేశ్వరుడు'

● నేటి నుంచి తొమ్మిది రోజులు బ్రహ్మోత్సవాలు
● తెలుగు, కన్నడిగుల సంప్రదాయల సమ్మేళనం
● ఏర్పాట్లు పూర్తి చేసిన ఆలయ కమిటీ
● 19న రథోత్సవం, 20న లంకాదహనం



భద్రేశ్వర స్వామి మూలవిరాట్, అక్కమహాదేవి మండపం, ఆలయ ముఖద్వారం

తాండూరు, ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి): కోర్కెలు తీర్చే స్వామిగా పేరొందిన తాండూరు శ్రీభావిగి భద్రేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలకు సర్వం సిద్ధం చేశారు. వందల సంవత్సరాల నుంచి నిత్య పూజలందుకుంటున్న శ్రీ భావిగి భద్రేశ్వర స్వామి బ్రహోత్సవాలకు ఈనెల 15 నుంచి ప్రారంభంకానున్నాయి. ఏటా ఉగాది పర్వదినం అనంతరం చైత్ర మాసంలో మదన పూర్ణిమ తర్వాత వచ్చే మంగళవారం నుంచి అనంతరం ఈఉత్సవాలను నిర్వహించడం ఆనవాయితీ. ఈనెల 23తేదీ వరకు తొమ్మిది రోజుల పాటు ఉత్సవాలు జరగనున్నాయి. ఆలయ కమిటీ చైర్మన్ పటేల్ కిరణ్ కుమార్, ఈవో శేఖర్‌గౌడ్‌ల ఆధ్వర్యంలో భారీ ఏర్పాట్లు చేశారు. ఆలయాలన్ని విద్యుద్దీపాలతో అలంకరించారు. 19న రథోత్సవం, 20 లంకాదహనం, 23న కలశం దింపుట ప్రత్యేకత. కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాలకు చెందిన భక్తులు ఉత్సవాల్లో పాల్గొననున్నారు.

రథోత్సవం, లంకాదహనం

భద్రేశ్వరస్వామి జాతరోత్సవాల్లో ప్రధానమైనవి 19వ తేదీన రథోత్సవం, 20న లంకాదహనం ప్రత్యేకత. రథాన్ని నెల రోజుల నుంచి ముస్తాబు చేస్తారు. 60ఫీట్ల ఎత్తైన ఈ రథంపై కలశాన్ని వేద మంత్రోచ్చరణల మధ్య 19న సాయంత్రం రథంపైకి ఎక్కించి అలంకరిస్తారు. రాత్రి పూర్ణకుంభంతో ఎత్తైన రథాన్ని వందలాది మంది భక్తులు కిలోమీటరు దూరంలో ఉన్న బసవన్న కట్ట వద్దకు తీసుకెళ్లి తిరిగి యథాస్థానానికి తెస్తారు. రథాన్ని లాగుతున్నప్పుడు భక్తులు అరటిపండ్లను రథంపైకి విసురుతారు. అరటిపండ్లు కలశానికి తాకితే తమ కోరికలు నెరవేరుతాయని భక్తుల నమ్మకం. మరుసటి రోజు 20వ తేదీన రాత్రి పలకీలో భద్రేశ్వరుడ్ని గాంధీచౌక్ మీదుగా బసన్నకట్ట వద్ద చేరుస్తారు. అక్కడ రంగురంగుల బాణసంచాలను లంకాదహనం పేరిట తెల్లవారు జామున కాల్చడం ఆనవాయితీగా వస్తోంది.

స్వామివారి పల్లకీ సేవ వివరాలు

15, 16వ తేదీల్లో భద్రేశ్వర దేవస్థానం నుంచి రాచన్న ఆలయం వరకు, 17వ తేదీన ఆలయం నుంచి గంజ్ ఏరియా వరకు, 18వ తేదీన హేరూరు గల్లీ, పాత కూరగాయాల మార్కెట్, 19న శరణం బసవేశ్వర ఆలయం నుంచి నగరేశ్వరాలయం వరకు భద్రేశ్వరుడిని పల్లకీలో ఊరేగింపు నిర్వహిస్తారు.

ఒలింపియాడ్‌లో విద్యార్థుల ప్రతిభ

తాండూరు, ఏప్రిల్ 14(ఆంధ్రజ్యోతి): తాండూరులోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్ విద్యార్థులు అంతర్రాష్ట్ర ఒలింపియాడ్ పరీక్షల్లో ర్యాంకులు సాధించారు. హైదరాబాద్‌కు చెందిన ఈ-అభ్యాస్ అకాడమీ టీజీ-అభ్యసోత్సవంలో భాగంగా ఆదివారం భారతీయ విద్యాభవన్‌లో ఒలింపియాడ్ పరీక్షలు నిర్వహించారు. వివిధ అంశాల్లో జరిగిన ఈ పోటీల్లో 40మంది విద్యార్థులు ప్రతిభ చూపి ర్యాంక్‌లు సాధించారు. విద్యార్థులకు మెమెంటో, సర్టిఫికెట్లు అందజేశారు. విద్యార్థులను పాఠశాల చైర్మన్ విష్ణువర్ధన్‌రెడ్డి, డైరెక్టర్లు సర్వోత్తంరెడ్డి, జయవర్ధన్‌రెడ్డి అభినందించారు.



ప్రతిభ కనబరిచిన విద్యార్థులతో స్కూల్ నిర్వాహకులు



కుర్మిద్దలో మాట్లాడుతున్న చంద్రకుమార్

2013చట్టం ప్రకారం పరిహారమివ్వాలి

యాచారం, ఏప్రిల్ 14(ఆంధ్రజ్యోతి): ఫార్మాసిటీ కోసం భూములు తీసుకున్న రైతులకు 2013 చట్టం ప్రకారం పరిహారం అందించి ఆదుకోవాలని హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి చంద్రకుమార్ ప్రభుత్వాన్ని కోరారు. సోమవారం కుర్మిద్దలో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించిన అనంతరం రైతులనుద్దేశించి మాట్లాడారు. నిషేధిత జాబితాలో ఉన్న భూములను రైతుల పేరిట ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని కోరారు. బలవంతంగా భూములు తీసుకోరాదని సూచించారు. మాజీ సర్పంచ్ బండె రాజశేఖర్‌రెడ్డి తదితరులున్నారు.

చేగూర్‌కు మంద కృష్ణ మాదిగ

నందిగామ, ఏప్రిల్ 14(ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని చేగూర్ పీఏసీఎస్ మాజీ చైర్మన్ మామిళ్ల విఠల్ ఇంటికి సోమవారం ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షుడు మంద కృష్ణ వచ్చారు. గతంలో ఆయనతో ఉన్న సాన్నిహిత్యంతోనే తమ ఇంటికి వచ్చినట్లు విఠల్ తెలిపారు. ప్రస్తుత రాజకీయ పరిణామాలపై కృష్ణ అడిగినట్లు సమాచారం. ఈ సందర్భంగా విఠల్ మంద కృష్ణను శాలువాతో సన్మానించారు. మెట్టపల్లి సురేందర్, మహేష్‌గౌడ్, దేవదాస్ ముదుగు, నరేందర్, రవి, ప్రశాంత్, యాదగిరి, బబ్లూ, ప్రసాద్, కృష్ణ ఉన్నారు.



మంద కృష్ణమాదిగను సన్మానిస్తున్న విఠల్

'పట్నం'లో అంబేడ్కర్ విగ్రహం ఏర్పాటుకు కృషి

● ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి

ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 14(ఆంధ్రజ్యోతి): ఫ్యూచర్‌సిటీగా రూపుదిద్దుకోబోతున్న ఇబ్రహీంపట్నంలోభారీ అంబేడ్కర్ విగ్రహం ఏర్పాటుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి తెలిపారు. ఈమేరకు అంబేడ్కర్ జయంతి సందర్భంగా సోమవారం ఇబ్రహీంపట్నం చౌరస్తాలో ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అంబేడ్కర్ సేవా సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన జయంత్యుత్సవాల్లో పాల్గొని మాట్లాడారు. ఇబ్రహీంపట్నం చెరువుకొనకట్ట ఉప్పరిగూడ క్రాసింగ్ వద్ద ఎత్తైన ఆంజనేయస్వామి విగ్రహం ఏర్పాటు కాబోతుందని చెప్పారు. ముందుగా అంబేడ్కర్ సేవా ఆధ్వర్యంలో ఇబ్రహీంపట్నం పాత బస్తీ నుంచి చౌరస్తా వరకు ఊరేగింపు నిర్వహించారు. నాయకులు, ప్రజా సంఘాల నాయకులు అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలువేసి నివాళులర్పించారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి

వైభవంగా విగ్రహ ప్రతిష్ఠాపన



విగ్రహ ప్రతిష్ఠాపనలో ఎమ్మెల్యే కసిరెడ్డి, నాయకులు

ఆమనగల్లు, ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని చెన్నంపల్లిలో నూతనంగా నిర్మించిన శ్రీలక్ష్మీచెన్నకేశవ స్వామి దేవాలయంలో సోమవారం విగ్రహ ప్రతిష్ఠ వేడుకలు వైభవంగా నిర్వహించారు. నిర్వాహకులు తెల్గమల్ల వనజ పర్వతాలు ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేశారు. ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, మాజీ ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్, టాస్క్ సీవోవో సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డిలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు రమణారెడ్డి, అధ్యక్షుడు నర్సింహ, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు జగన్, శ్రీనివాస్‌గౌడ్, శ్రీనివాస్‌రెడ్డి, అనురాధపత్యానాయక్, విజితారెడ్డి, అనితవిజయ్, అనంతరెడ్డి, పబ్బతి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

క్రీడలతో స్నేహభావం పెంపు

పెద్దేముల్, ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి): క్రీడలతో స్నేహభావం పెంపొందుతుందని మాజీ అడిషనల్ ఎస్పీ మధుసూదన్‌రావు అన్నారు. మండలంలోని తట్టెపల్లికి చెందిన మొగుల్ చంద్ర గ్రూప్ చైర్మన్ ప్రభుకుమార్ ఆధ్వర్యంలో తట్టెపల్లి ప్రీమియర్ లీగ్ క్రికెట్ పోటీలు ఏర్పాటు చేశారు. ఈపోటీలను మాజీ అడిషనల్ ఎస్పీ మధుసుదన్‌రావు ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈకార్యక్రమంలో బీసీసంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాజ్‌కుమార్, రాజప్ప, నారాయణగౌడ్, అంజిలయ్య, శంకర్, అంజయ్య శుకూర్, వ్యాపారవేత్త కోహీర్‌రాజు, వెంకటేశం పాల్గొన్నారు.



పోటీలను ప్రారంభిస్తున్న మధుసూదన్‌రావు

ఉత్తమ సేవలకు గుర్తింపు

● ఆదర్శ పంచాయతీలుగా తిమ్మాయిపల్లి, అంకిరెడ్డిపల్లి, కోకట్, ముచ్చింతల్

● ఎంపిక చేసిన కేంద్ర పంచాయతీరాజ్ శాఖ ● అధికారులు, ప్రజాప్రతినిధుల సమన్వయంతో వసతుల కల్పన



ముచ్చింతల్ గ్రామం ముఖ చిత్రం

పల్లెకు పట్టం 3

కేంద్ర పంచాయతీరాజ్ శాఖ దేశవ్యాప్తంగా గ్రామాల్లో పంచాయతీల ద్వారా అందుతున్న సేవలపై గ్రేడింగ్ ఇచ్చింది. ప్రభుత్వ నిధులను సద్వినియోగం చేసుకుంటూ గ్రామీణులకు మెరుగైన సేవలందిస్తున్న గ్రామాలకు స్కోరింగ్ ఇచ్చి ఆదర్శ గ్రామాలుగా ప్రకటించింది. వీటిల్లో ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలోని పలు గ్రామాలు చోటు దక్కించుకున్నాయి.



తిమ్మాయిపల్లి గ్రామం

కీసర, ఏప్రిల్ 14(ఆంధ్రజ్యోతి): గ్రామస్థులకు మెరుగైన సేవలు అందించడంతో మేడ్చల్ జిల్లా కీసర మండల తిమ్మాయిపల్లి గ్రామం ఆదర్శంగా నిలిచింది. కేంద్ర పంచాయతీ రాజ్‌శాఖ నిర్దేశించిన తొమ్మిది అంశాల్లో మెరుగైన ఫలితాలు సాధించి దేశంలో ఉత్తమ పంచాయతీగా ఎంపికైంది. మెరుగైన సేవలతో కేంద్ర ప్రభుత్వం ఆదర్శ గ్రామంగా ఎంపిక చేసి సూచికలో 74.86 స్కోర్ ఇచ్చింది. 2,200 మంది జనాభా ఉన్న గ్రామం తిమ్మాయిపల్లి. పక్కనే జవహర్‌నగర్ డంప్ యార్డు ఉండడంతో గ్రామ బోర్లలో కలుషిత నీరు వస్తోంది. దీంతో మాజీ సర్పంచ్ పిడిశెట్టి పెంటయ్య గోదావరి వాటర్ సప్లై అధికారులతో చర్చించి.. రోజూ గ్రామానికి శుద్ధమైన నీరందేలా చూశారు. ఎన్నో సమస్యలను అధిగమించి పంచాయతీ ప్రజలకు స్వచ్ఛమైన తాగునీటిని అందించడంతో కేంద్ర ప్రభుత్వ గుర్తింపు లభించింది.

గ్రామస్తుల సహకారం మరువలేనిది

తిమ్మాయిపల్లిని కేంద్రం ఆదర్శ గ్రామంగా ప్రకటించడం సంతోషకరం. పక్కనే ఉన్న డంప్ యార్డుతో కలుషితనీరు తాగి ప్రజలు అనారోగ్యానికి గురికాకుడదని గ్రామస్థులకు మిషన్ భగీరథ నీటిని పరఫరా చేస్తున్నాం. నా పాలనాకాలంలో గ్రామస్తుల సహకారం ఎంతో ఉంది. హైదరాబాద్ మెట్రో వాటర్ బోర్డుకు నీటి బిల్లులు చెల్లింపులో ఇబ్బంది ఉన్నా ప్రజలకు తాగునీటి సరఫరాలో వెనకడుగు వేయలేదు. నీటి సరఫరానే కాదు మిగతా అన్ని అంశాల్లో మెరుగైన సేవలందించడం వల్లే ఉత్తమ పంచాయతీగా ఎంపికయ్యాం.



- పిడిశెట్టి పెంటయ్య, తిమ్మాయిపల్లి, మాజీ సర్పంచ్



కోకట్‌లోని పల్లె ప్రకృతివనం

అభివృద్ధిలో మేటి.. కోకట్!

● పల్లె ప్రగతిలో ఆదర్శంగా నిలిచిన గ్రామం

యాలాల, ఏప్రిల్ 14(ఆంధ్రజ్యోతి):యాలాల మండలం కోకట్ పంచాయతీ అభివృద్ధిలో పరుగులుతీస్తోంది. ఉపాధి హామీ, ఎస్డీఎఫ్ నిధులతో గ్రామంలో సీసీ రోడ్లు, మురుగు కాల్వలు నిర్మించారు. గ్రామంలో ఉన్నత, ప్రాథమికోన్నత పాఠశాలలు, రెండు అంగన్‌వాడీ కేంద్రాలున్నాయి. తడి/పొడి చెత్తసేకరణ చేస్తూ గ్రామాన్ని శుభ్రంగా ఉంచుతున్నారు. ప్రతి ఇంటికి నీటి సౌకర్యం కల్పించారు. గ్రామ సమీపంలోని కాగ్నా నది నుంచి మోటార్లతో, అలాగే మిషన్ భరగీరథ నీటిని సరఫరా చేస్తున్నారు. మెరుగైన సేవలకు కేంద్ర పీఆర్ శాఖ 76.66శాతం సీఏడీ స్కోరింగ్ ఇచ్చింది. కాగ్నా నది ఒడ్డునున్న సంగమేశ్వరాలయానికి కోకట్ నుంచి రోడ్డు వేశారు. మండలంలో పెద్ద పంచాయతీ కోకట్ మిగితా గ్రామాలకు ఆదర్శంగా నిలుస్తోంది.

ప్రజావసర పనులు చేశాం



ప్రభుత్వ నిధులను కోకట్ ప్రజలు సద్వినియోగం చేసుకొని గ్రామాన్ని అభివృద్ధి చేసుకున్నారు. ప్రగతిలో గ్రామస్తుల సహకారమే ముఖ్యం. గ్రామాన్ని నేను ప్రతీ వారం సందర్శిస్తూ సమస్యలేమైనా ఉంటే పరిష్కరిస్తున్నాం. ప్రజలకు మెరుగైన తాగునీరు, విద్యుత్, డ్రెయిన్లు, మరుగుదొడ్లు తదితర సదుపాయాలను కల్పించాం. పంచాయతీ సేవలతోనే కేంద్ర ప్రభుత్వం గుర్తింపు లభించింది.

పుష్పలీల, ఎంపీడీవో, యాలాల

క్రమంగా అభివృద్ధి



పల్లె ప్రగతి కార్యక్రమాలతో కోకట్‌కు అభివృద్ధి చేశాం. రూ.13లక్షలతో శ్మశాన వాటిక, రూ.2.5లక్షలతో కంపోస్ట్ తయారీ షెడ్, రూ.5లక్షలతో పల్లెప్రకృతి వనం, రూ.22లక్షలతో రైతు వేదిక, రూ.3లక్షలతో క్రీడాప్రాంగణం, రూ.4లక్షలతో రోడ్ల పక్కన మొక్కల పెంపకం, రూ.60లక్షలతో సీసీ రోడ్లు, రూ.25లక్షలతో డ్రెయిన్ల నిర్మాణం, రూ.2.50లక్షలతో మినీ వాటర్ ట్యాంక్ తదితర పనులు చేశాం. గ్రామంలో అపరిశుభ్రతకు తావులేకుండా కార్మికులు, గ్రామస్తులు పాటుపడుతున్నారు. ఉత్తమ సేవలకు కేంద్ర గుర్తింపు రావడంతో ఉద్యోగులకు,గ్రామస్తులకు సంతోషంగా ఉంది.

డి.సుధాకర్, పంచాయతీ కార్యదర్శి, కోకట్

దాతల సహాయంతో అభివృద్ధిలో ముందడుగు

ఆదర్శ గ్రామంగా 'ముచ్చింతల్'

కార్పొరేట్ స్థాయి పాఠశాల నిర్మాణం.. వంద శాతం పన్ను వసూలు

శంషాబాద్ రూరల్, ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి) : పంచాయతీల్లో జరిగిన అభివృద్ధి, సుపరిపాలన ఆధారంగా కేంద్ర ప్రభుత్వం 2022-2023 సంవత్సరానికి గాను దేశంలో పలు గ్రామ పంచాయతీలను ఆదర్శ గ్రామాలుగా గుర్తించింది. ఇందులో రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం, ముచ్చింతల్ గ్రామం 77.99 స్కోరింగ్‌తో మూడో స్థానంలో నిలిచింది. దాతల సహకారంతో ముచ్చింతల్ గ్రామం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందింది. ముఖ్యంగా నగర శివారు కావడం, ప్రముఖ ఆధ్యాత్మిక గురువు చిన జీయర్‌స్వామి ఆశ్రమం ఉండడంతో గ్రామ రూపురేఖలు మారిపోయాయి. 2 వేల జనాభా ఉన్న గ్రామం, పురుషులు, స్త్రీలు సమానంగా ఉన్నారు. 1985లో గ్రామపంచాయతీగా ఏర్పడింది. అంతకుముందు మదన్‌పల్లి అనుబంధ గ్రామ పంచాయతీగా ఉండేది. అయితే 2019 ఎన్నికల్లో బీజేపీకి చెందిన వడ్డె సుజాత సర్పంచ్‌గా ఎన్నికయ్యారు. ఆమె కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చిన ఎన్‌ఆర్‌జీఎస్ నిధులు, రాష్ట్ర ప్రభుత్వ రూ.3కోట్ల నిధులతో పాటు దాతల సహాయంతో గ్రామంలో సీసీ రోడ్లు, మురుగు కాల్వల నిర్మాణం, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సిస్టమ్, వీధి దీపాలు, తాగు నీరు సౌకర్యం తదితర అభివృద్ధి పనులు చేపట్టి గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దారు.

కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా సర్కార్ బడి

మైహోం గ్రూప్ అధినేత జూపల్లి రామేశ్వర్‌రావు, జగపతిరావు సహకారంతో దాదాపు రూ. 2.5 కోట్ల వ్యయంతో ముచ్చింతల్ ప్రభుత్వ పాఠశాల కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా నిర్మించారు. ఈ పాఠశాలకు ముచ్చింతల్‌తో పాటు చుట్టు పక్క గ్రామాల నుంచి విద్యార్థులు వస్తున్నారు. కృషి ఫౌండేషన్ ఆ పాఠశాలకు ఆరుగురు నిపుణులైన ఉపాధ్యాయులను నియమించి జీతాలు చెల్లిస్తోంది.

దాతల సాయంతోనే అభివృద్ధి సాధ్యమైంది



దాతల సహాయంతోనే ముచ్చింతల్‌కు ఆదర్శ గ్రామంగా గుర్తింపు వచ్చింది. వంద శాతం పన్ను వసూలుకు ప్రజలు సహకరించారు. మైహోం గ్రూప్ అధినేతలు జూపల్లి రామేశ్వర్‌రావు, జగపతిరావు వల్ల గ్రామంలో పాఠశాల భవనం నిర్మించుకున్నాం. నేను బీజేపీ నుంచి గెలిచానని గ్రామానికి నిధులు సరిగా మంజూరు చేయలేదు.

- వడ్డె సుజాత, మాజీ సర్పంచ్

సంతోషంగా ఉంది



కేంద్ర ప్రభుత్వం ముచ్చింతల్‌ను ఆదర్శ గ్రామంగా గుర్తించడం సంతోషంగా ఉంది. మాజీ సర్పంచ్ సుజాత వల్ల ఈ గ్రామానికి ఇంతటి పేరు వచ్చింది. మైహోంగ్రూప్ సంస్థ సహకారంతో అభివృద్ధి పనులు జరిగాయి.

- కోడూరి నర్సింహ, గ్రామస్తుడు

అంగన్‌వాడీ సేవల్లో ఆదర్శం.. అంకిరెడ్డిపల్లి

గర్భిణులు, చిన్నారులు, బాలింతలకు సేవలతో గుర్తింపు



బాలింతలకు పౌష్టికాహారం అందిస్తున్న మాజీ సర్పంచ్ విమల(ఫైల్)

కీసర: అంగన్‌వాడీ నిర్వహణలో అంకిరెడ్డిపల్లి మేటిగా నిలిచింది. దీంతో కేంద్ర పంచాయతీ రాజ్‌శాఖ పురోగతి సూచీలో 75.13శాతం స్కోర్ వేసింది. జిల్లాలో అంకిరెడ్డిపల్లి మూడో స్థానంలో నిలిచింది. అంగన్‌వాడీలో భారీగా చిన్నారుల పేర్లు నమోదు చేయడం, వారి సంరక్షణ, సౌకార్యాలు, ఆహారం అందిస్తున్నారు. సేలలను మాజీ సర్పంచ్ మోర విమలనాగరాజు ఎప్పటికప్పుడు పర్యవేక్షించారు. చిన్నారుల సంరక్షణ, గర్భిణులు, బాలింతలకు పౌష్టికాహారం అందిస్తున్నారు. 2వేల జనాభా, 12 వందల మంది ఓటర్లు ఉన్న గ్రామం. తాజా మాజీ సర్పంచ్ విమల అన్ని వీధుల్లో సీసీ రోడ్లు, బోర్లు వేయించారు. తాగునీటి సరఫరా, నర్సరీల పెంపకం, మొక్కలు నాటడం, ప్రభుత్వ ఇతర కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించారు.

అధికారుల సూచనలు పాటించాం

గ్రామాభివృద్ధికి అధికారుల సలహాలు, సూచనలు పాటించాం. మహిళలు సాధికారిత సాధించేలా కృషిచేశాం. ప్రభుత్వాలు అందజేసే ఆర్థిక చేయూతను సద్వినియోగం చేసుకునేలా అవగాహన కల్పించాం. ప్రభుత్వ పథకాల అమల్లో నిర్లక్ష్యం చేయలేదు. గ్రామంలో పచ్చదనం పరిశుభ్రత పాటించాం. ప్రజల సహకారంతో గ్రామాభివృద్ధికి పాటుపడ్డాం. అభివృద్ధి, సేవల్లో మాకు కేంద్ర పంచాయతీ రాజ్ శాఖ 75.13 స్కోర్ ఇచ్చింది.



- విమలనాగరాజు, మాజీ సర్పంచ్, అంకిరెడ్డిపల్లి

అంబేడ్కర్ సేవలు చిరస్మరణీయం



తీగాపూర్‌లో అంబేడ్కర్ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్సీ నవీన్‌కుమార్‌రెడ్డి


కొత్తూర్, ఏప్రిల్ 14(ఆంధ్రజ్యోతి): అంబేడ్కర్ దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయమని ఎమ్మెల్సీ నాగర్‌కుంట నవీన్‌కుమార్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని తీగాపూర్ గ్రామంలో అంబేడ్కర్ జయంతిని పురస్కరించుకొని నూతనంగా ఏర్పాటు చేసిన విగ్రహాన్ని సోమవారం రాత్రి ఎమ్మెల్సీ ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ అంబేడ్కర్ దేశానికి సేవలను కొనియాడారు. అంబేడ్కర్ విగ్రహాన్ని బహూకరించిన గ్రామ మాజీ ఎంపీటీసీ బి.జగన్‌మోహన్‌రెడ్డిని ఎమ్మెల్సీ ప్రత్యేకంగా అభినందించారు. మాజీ సర్పంచ్ రమాదేవి రమేష్, వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

ప్రజలు మారితేనే... పాలకులు సేవకులవుతారు

» మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులు

షాద్‌నగర్ అర్బన్, ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి): ప్రజలు నిజాయితీగా ఓటేస్తేనే పాలకులు సేవకుల్లా పనిచేస్తారని మాజీ ఎమ్మెల్యే, టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు బక్కని నర్సింహులు అభిప్రాయపడ్డారు. ఫరూఖ్‌నగర్ మండలం మధురాపురం గ్రామంలో సోమవారం నిర్వహించిన అంబేడ్కర్ జయంతి ఉత్సవంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సమాజంలో అంటరానితనం, పేదరికం నిర్మూలించబడి, ఆర్థిక సమానత్వం రావాలని అంబేడ్కర్ భారత రాజ్యాంగాన్ని రూపొందించారని గుర్తు చేశారు. రాజ్యాంగం కల్పించిన అవకాశాలను అందిపుచ్చుకుని ఆర్థికంగా ఎదిగిన వారే అంచెలంచలుగా ఎదుగుతున్నారని, పేదలు పేదలుగానే ఉండిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రిజర్వేషన్ ఫలాలతో ఉద్యోగ, ఉపాధి అవకాశాలను పొంది, ఆర్థికంగా, సామాజికంగా ఎదిగిన వారి కుటుంబాలు రిజర్వేషన్లను వదులుకుంటేనే అట్టుడుగు స్థాయిలో ఉన్న వారు వినియోగించుకుని అభివృద్ధి చెందుతారన్న వాదన ప్రజల్లో వస్తున్నదని అన్నారు. సమావేశంలో ఎల్. దామోదర్‌రెడ్డి, ఎల్. శివశంకర్‌రెడ్డి, బి.రంగయ్యగౌడ్, ఎల్.అమర్‌నాథ్‌రెడ్డి, తుప్పరి గణేష్, పి.శ్రీనివాస్, జి.వి నాయక్‌గౌడ్, ఎం.చంద్రారెడ్డి, ఎస్.శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఆలయంలో నిరుపయోగంగా ఫ్రిడ్జ్



ఆలయానికి విచ్చేసే భక్తుల దాహార్తి తీర్చేందుకు దాతలు ఇచ్చిన ఫ్రిడ్జ్ నిరుపయోగంగా మారింది. కీసర గుట్ట ఆలయం ఆవరణలో ఇలా వృథాగా పడింది. దానికి మరమ్మతులు చేయించాలన్న కనీస బాధ్యతను కీసరగుట్ట ఆలయ నిర్వాహకులు మరిచారని భక్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

కీసర, ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి)

రైతు సమస్యల పరిష్కారానికి భూ భారతి పోర్టల్

» ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి



కడ్తాలలో భూ భారతి పోర్టల్ ప్రారంభ కార్యక్రమాన్ని వీక్షిస్తున్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి

కడ్తాల్, ఏప్రిల్14(ఆంధ్రజ్యోతి): ధరణి సమస్యలను పరిష్కరించి, రైతుల భూములకు భద్రత కల్పించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం భూ భారతి పోర్టల్‌ను తీసుకువచ్చిందని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. కడ్తాల మండల కేంద్రంలోని రైతు వేదికలో సోమవారం భూ భారతి పోర్టల్‌ను సీఎం రేవంత్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నిర్వహించిన ప్రారంభ కార్యక్రమాన్ని ప్రత్యక్ష ప్రసారం ద్వారా అధికారులు, నాయకులతో కలిసి ఎమ్మెల్యే వీక్షించారు. ఏవో శ్రీలత అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో ఏడీఏ శోభారాణి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలోని మూడు మండలాల్లో మొదటగా భూ భారతి పోర్టల్‌ను ప్రారంభిస్తారని తెలిపారు. జూన్ 2న నుంచి రాష్ట్రమంతటా పూర్తిస్థాయిలో పనిచేస్తుందని ఆయన పేర్కొన్నారు. దేశంలో మరేరాష్ట్రంలో లేని విధంగా తెలుగు, ఇంగ్లీష్, ఉర్దూలో భూ భారతి అమలు చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో టీపీసీసీ సభ్యుడు ఆయిళ్ల శ్రీనివాస్‌గౌడ్, డీసీసీ అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ చైర్‌పర్సన్ యాట గీతనర్సింహ్మ, వైస్ చైర్మన్ గూడూరు భాస్కర్‌రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బీచ్యనాయక్, పీఏసీఎస్ డైరెక్టర్ చేగూరి వెంకటేశ్, నాయకులు జంగారెడ్డి, బాసు రవి, వెంకటేశ్వర్ రావు, ఏఈవోలు రైతులు తదితరులు పాల్గొన్నారు.

'భూ భారతి' అమలు హర్షణీయం

మర్పల్లి : అంబేడ్కర్ జయంతి సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి భూభారతి పోర్టల్‌ను ప్రారంభించడం హర్షణీయమని కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు యు.రవీందర్ అన్నారు. ఈ సందర్భంగా మండలంలోని బూచన్‌పల్లి గ్రామంలో సోమవారం సీఎం రేవంత్‌రెడ్డి, స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు వెంకట్రామ్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, ఎల్.ప్రభాకర్ రెడ్డి, విజయ్, మహేందర్, నర్సింహారెడ్డి, హర్షవర్ధన్ పాల్గొన్నారు.

టెలికాన్ఫరెన్స్‌లో పాల్గొన్న అధికారులు

మోమిన్‌పేట్: సీఎం రేవంత్‌రెడ్డి సోమవారం ప్రారంభించిన భూభారతి పోర్టల్ సందర్భంగా నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో అధికారులు పాల్గొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భూమతను ప్రవేశపెట్టనుందని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ మహేందర్‌రెడ్డి, వ్యవసాయ శాఖ అధికారి జయశంకర్, నాయకులు సుభాష్‌గౌడ్, ఏజాజ్‌పటేల్, వారల సిరాజుద్దీన్ పాల్గొన్నారు.



సీఎం, స్పీకర్ చిత్రపటాలకు క్షీరాభిషేకం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు



హైదరాబాద్‌లోని ఎంసీహెచ్‌ఆర్‌డీలో సోమవారం భూ భారతి, ఇందిరమ్మ ఇళ్లు, తాగునీటిపై సీఎం రేవంత్‌రెడ్డి సమావేశం నిర్వహించారు. రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల కలెక్టర్లు నారాయణరెడ్డి, గౌతమ్ హాజరయ్యారు.

అట్టహాసంగా ముగిసిన

మాణ్యంబావి ప్రథమ వార్షిక బ్రహ్మోత్సవాలు

కందుకూరు, ఏప్రిల్ 14(ఆంధ్రజ్యోతి): మండలంలోని లేమూరులో ఈనెల 11 నుంచి సోమవారం వరకు మాణ్యంబావి ప్రథమ వార్షికోత్సవం అట్టహాసంగా నిర్వహించారు. ఆలయ కమిటీ చైర్మన్ గూడూరు కొండారెడ్డి, ఉపాధ్యక్షుడు కె.రాణాప్రతాప్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన బ్రహ్మోత్సవాలకు లోకాయుక్త చైర్మన్ రాజశేఖర్‌రెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకురాలు పాల్వాయి స్రవంతి హాజరై ప్రత్యేక పూజలు చేశారు. వారు మాట్లాడుతూ మారుమూల గ్రామమైన లేమూరులో దేవాదాయ శాఖకు ఏడెకరాల 20గుంటల భూమి శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయం పేరుతో ఉండడం సంతోషమన్నారు. మాజీ సర్పంచ్ డిల్లీ గణేష్, మాజీ ఎంపీటీసీ హన్మంత్‌రెడ్డి, ఆలయ కమిటీ ఉపాధ్యక్షుడు జి.మల్లేష్, ప్రధాన కార్యదర్శి డిల్లి బాలకృష్ణ. సంయుక్త కార్యదర్శులు ఆర్.అయిలయ్య, జి.జైపాల్, కోశాధికారి కె,రాఘవేందర్, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

భయాన్ని వీడి లక్ష్యం వైపు పయనించాలి

» స్వేరోస్ ఫౌండర్, మాజీ ఐపీఎస్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్

» తలకొండపల్లిలో భీమ్ దీక్ష ముగింపు సభ విజయవంతం



మహనీయుల చిత్రపటాల వద్ద నివాళులర్పిస్తున్న స్వేరోస్

తలకొండపల్లి, ఏప్రిల్ 14(ఆంధ్రజ్యోతి): పేదలు భయాన్ని వీడి ఆత్మస్థైర్యంతో ముందుకు సాగితే లక్ష్యాన్ని ఛేదించవచ్చని స్వేరోస్ ఫౌండర్, మాజీ ఐపీఎస్ ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ అన్నారు. జ్ఞాన సాధన ద్వారా భయాలు దూరమై గమ్యం దిశగా పయనించవచ్చన్నారు. తలకొండపల్లి మండల కేంద్రంలోని అంబేడ్కర్ చౌరస్తా వద్ద ఆదివారం రాత్రి స్వేరోస్ ఆధ్వర్యంలో భీమ్ దీక్ష ముగింపు సభ నిర్వహించారు. ఆర్ఎస్పీ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. డిల్లీ, పంజాబ్, హర్యానా, ఉత్తరప్రదేశ్, కర్ణాటక, తెలంగాణ, ఏపీ నుంచి స్వేరోస్ ప్రతినిధులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ వెంకటేశ్, వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన ప్రతినిధులు జశ్వంత్‌సింగ్, దుర్గన్న, సురేశ్‌బాబు, శివరాజ్, దుర్గయ్య, వేపూరి సోమన్న, సీహెచ్ వీరయ్య, బాలప్రసాద్, ప్రకాశ్, శివకుమార్ లతో కలిసి భయం అనే దిష్టిబొమ్మను ఆర్ఎస్పీ దహనం చేశారు. మహనీయుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. మహనీయుల ఆశయాలను, స్వేరోస్ ఉద్దేశాలను కాపాడుతామని ప్రతిజ్ఞ చేశారు. ఆర్థికం, ఆరోగ్యం, విద్యే స్వేరోస్ ప్రధాన లక్ష్యమని చెప్పారు. సందర్భంగా అనేక సమాజ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ పేదలకు తోడ్పాటునందిస్తున్న ఉప్పల వెంకటేశ్‌ను అభినందించారు. మాజీ జడ్పీటీసీలు వెంకటేశ్, పద్మనర్సింహ, మాజీ ఎంపీపీ నిర్మలశ్రీశైలం గౌడ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అగ్ని ప్రమాదాల నివారణే ధ్యేయం

శామీర్‌పేట, ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి): అగ్నిప్రమాదాల నివారణే ధ్యేయమని శామీర్‌పేట ఫైర్‌స్టేషన్ అధికారి వెంకటరమణారెడ్డి అన్నారు. మండలంలోని తుర్కపల్లి సమీపంలో గల మండల అగ్నిమాపక కేంద్రంలో సోమవారం మండల స్టేషన్ ఫైర్ ఆఫీసర్ వెంకటరమణారెడ్డి ఆధ్వర్యంలో ఫైర్ జెండాను ఎగరవేసి అగ్నిమాపక వారోత్సవాలను ప్రారంభించారు. ఈ నెల 14 నుంచి 20 వరకు అగ్ని మాపక వారోత్సవాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా శామీర్‌పేట పోలీస్ స్టేషన్ వద్ద శామీర్‌పేట పోలీస్ ఇన్‌స్పెక్టర్ శ్రీనాథ్ ఆధ్వర్యంలో మండల అగ్నిమాపక శాఖ అధికారి వెంకటరమణారెడ్డి, ఫైర్ ఆఫీసర్లు, సిబ్బంది అగ్ని ప్రమాదాల నివారణ పట్ల ప్రత్యేక పోస్టర్లను విడుదల చేశారు. అనంతరం వారు వారోత్సవాల్లో భాగంగా ర్యాలీ నిర్వహించారు.

అంబేడ్కర్‌కు ఘన నివాళి

రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేడ్కర్ జయంతి వేడుకలను సోమవారం వికారాబాద్, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాల్లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ పార్టీలు, సంఘాల నాయకులు అంబేడ్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. పలు చోట్ల బైక్ ర్యాలీలు నిర్వహించారు.

- ఆంధ్రజ్యోతి నెట్‌వర్క్


తాండూరు రూరల్: అంతారంలో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి


పూడూరు: పరిగిలో అంబేడ్కర్‌కు నివాళులర్పించిన అనంతరం మాట్లాడుతున్న ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి

తాండూరు: అంబేడ్కర్ జయంతి వేడుకల్లో పాల్గొన్న ప్రభుత్వ చీఫ్‌విప్ మహేందర్‌రెడ్డి




ఘట్‌కేసర్: అంబేడ్కర్ జయంతి కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి


వికారాబాద్: అంబేడ్కర్ కాస్య విగ్రహ ఏర్పాటుకు రూ.51వేలు అందజేస్తున్న సంతోష రాజు

బషీరాబాద్: మైల్వార్‌లో అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న మాజీ ఎమ్మెల్యే పైలట్ రోహిత్‌రెడ్డి




మర్పల్లి: అంబేడ్కర్ జయంతిలో జై భీమ్ నాయకులు, రాజకీయ నాయకులు


పరిగి: అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పించిన పరిగి మాజీ ఎమ్మెల్యే మహేశ్‌రెడ్డి


వికారాబాద్: అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్


కీసర రూరల్: నాగారంలోని రాంపల్లి చౌరస్తాలో నివాళులర్పిస్తున్న నాగారం మున్సిపల్ మాజీ చైర్మన్ చంద్రారెడ్డి

కొడంగల్: అంబేడ్కర్ విగ్రహావిష్కరణలో రాష్ట్ర పోలీసు హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ గురునాథ్‌రెడ్డి తదితరులు




మేడ్చల్ టౌన్: మేడ్చల్‌లో అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నేతలు


కులకచర్ల: అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న బీజేపీ రాష్ట్ర నాయకుడు ప్రహ్లాద్‌రావు


యాలాల: అంబేడ్కర్ జయంతి వేడుకల్లో యాలాల మాజీ ఎంపీపీ బాలేశ్వర్‌గుప్తా, నాయకులు


ధారూరు: ధారూరులో అంబేడ్కర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న అంబేడ్కర్ సంఘం నాయకులు


బొంరాస్‌పేట్: ఎమ్మార్పీ ఆవరణలో అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు

శామీర్‌పేట: అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న మాజీ జడ్పీటీసీ అనిత, దళిత సేన, దళిత సంఘం, నాయకులు



సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత


సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేస్తున్న కాంగ్రెస్ నాయకులు

బొంరాస్‌పేట్, ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి): మండలంలోని తుంకిమెట్ల గ్రామానికి చెందిన మల్లయ్య ఇటీవల అనారోగ్యంతో మృతిచెందాడు. ప్రభుత్వం ద్వారా మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ రూ.57వేలు చెక్కును సోమవారం కాంగ్రెస్ నాయకులు బాధిత కుటుంబసభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మల్లికార్జున్, బాల్‌రాజ్‌గౌడ్, మోహన్‌రెడ్డి, హనీఫ్, గోవర్ధన్ పాల్గొన్నారు.

రజతోత్సవ సభకు తరలిరావాలి


పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న మాజీ మంత్రి సత్యవతి రాథోడ్, ఎమ్మెల్సీ నవీన్‌కుమార్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే

బషీరాబాద్, ఏప్రిల్ 14(ఆంధ్రజ్యోతి): వరంగల్‌లో ఈనెల 27న జరిగే బీఆర్ఎస్ రజతోత్సవ సభకు పార్టీ శ్రేణులు, కార్యకర్తలు భారీగా తరలి రావాలని తాండూరు మాజీ ఎమ్మెల్యే పైలట్ రోహిత్‌రెడ్డి పిలుపునిచ్చారు. బషీరాబాద్ మండల కేంద్రంలో సోమవారం బీఆర్ఎస్ మండల స్థాయి నాయకులు, కార్యకర్తల సమావేశం జరుగగా ఆయన హజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఆపార్టీ మండలాధ్యక్షులు ఇందర్‌చెడ్ నర్సిరెడ్డి, నర్సింహులు పాల్గొన్నారు.

దుద్యాల: మండలంలోని గౌరారంలో బీఆర్ఎస్ పార్టీ 25వ ఆవిర్భావ దినోత్సవ పోస్టర్‌ను మాజీ మంత్రి సత్యవతి రాథోడ్, ఎమ్మెల్సీ నవీన్‌కుమార్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి సోమవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు చాంద్‌పాషా, విష్ణువర్ధన్‌రెడ్డి, నారాయణరెడ్డి పాల్గొన్నారు.

తాండూరు: ఈనెల 27న వరంగల్‌లో జరిగే బీఆర్ఎస్ రజతోత్సవ బహిరంగ సభకు తాండూరు నుంచి పెద్దఎత్తున బీఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులు, అభిమానులు తరలిరావాలని మాజీ ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి కోరారు. తాండూరులోని పార్టీ కార్యాలయంలో సోమవారం పట్టణ ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొన్నారు. ఈ సమావేశంలో పార్టీ పట్టణ అధ్యక్షుడు నహీం(అప్పు), సీనియర్ నాయకులు శ్రీనివాసచారి, నర్సింహులు, సలీం పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల సమ్మేళనం


సమ్మేళనంలో పూర్వ విద్యార్థులు

పరిగి, ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి): రూప్‌ఖాన్‌పేట్ ఉన్నత పాఠశాలలో 2001-02లో టెన్త్ చదివిన విద్యార్థులంతా సోమవారం ఒకే వేదికపై కలుసుకున్నారు. తమ ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు అనంతరెడ్డి, బసిరెడ్డి పాల్గొన్నారు.

అయ్యప్ప కొండపై ప్రత్యేక పూజలు

కులకచర్ల, ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని అయ్యప్ప కొండపై గల అయ్యప్ప ఆలయంలో సోమవారం స్వామివారి జన్మదినం సందర్భంగా అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు, అన్నదానం నిర్వహించార బీజేపీ రాష్ట్ర నాయకుడు ప్రహ్లాద్‌రావు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులకు కోమటి విమల శ్రవణ్‌కుమార్ దంపతులు అన్నదానం ఏర్పాటు చేశారు.

రోడ్డు పక్కనే చితి మంటలు!

- దహన సంస్కారాలకు జాగలేక గ్రామస్తుల ఇబ్బందులు
- 30 గుంటల స్థలం కేటాయించినా సర్వేచేసి అప్పగించని అధికారులు


రోడ్డు పక్కన చితి మంట

మేడ్చల్ టౌన్, ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి): దహన సంస్కారాలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రభుత్వం శ్మశాన వాటికలకు భూములను కేటాయిస్తోంది. అయినప్పటికీ వివిధ కారణాలతో ఇబ్బందులు తప్పడంలేదు. గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ సుతారిగూడలో దహన సంస్కారాలను రోడ్డు పక్కన కొనసాగించాల్సిన దుస్థితి నెలకొంది. ఈ గ్రామస్తులు శ్మశాన వాటికకు స్థలం కేటాయించాలని ఎన్నిసార్లు విన్నవించినా పట్టించుకునేవారులేరని వాపోతున్నారు. శ్మశాన వాటిక సమస్యను గత ప్రభుత్వ హయాంలో స్థానిక ఎమ్మెల్యే మల్లారెడ్డి దృష్టికి తీసుకెళ్లగా ఆయన స్పందించి కలెక్టర్‌ను శ్మశానవాటికకు స్థలం కేటాయించాలని కోరారు. దీంతో స్పందించిన జిల్లా ఉన్నత అధికారులు గ్రామపరిధిలోని సర్వేనంబర్ 25లోని 30గుంటల ప్రభుత్వ స్థలాన్ని కేటాయిస్తూ ఉత్తర్వులు జారీచేశారు. కాగా ఈ స్థలాన్ని చేరుకోవడానికి దారి లేకపోవటంతో గ్రామానికి చెందిన ఓదాత దారి కోసం తన స్థలాన్ని దానం చేశాడు. అయినప్పటికీ స్థలాన్ని సర్వేచేసి గ్రామస్తులకు అప్పగించే విషయంలో సంబంధిత రెవెన్యూఅధికారులు అలసత్వం విహిస్తూ వస్తున్నారు. సుతారిగూడ గ్రామస్తులకు ప్రత్యేకంగా శ్మశాన వాటిక లేక పోవటంతో గ్రామస్తులు గత 40 సంవత్సరాలుగా దహన సంస్కారాలు గ్రామ సమీపంలోని చెరువు అంచుల్లో చేయాల్సిన పరిస్థితి నెలకొంది. వర్షాకాలంలో చెరువులో నీరు చేరటంతో పాటు సీఎంఆర్ కళాశాలకు చెందిన మురుగునీరు వల్ల దహన సంస్కారాలు నిర్వహించే వీలులేకుండా పోయింది. గత్యంతరం లేక ప్రజలు చెరువుకట్టకు చెక్‌పోస్టు నుంచి గండిమైసమ్మ వెళ్లే రోడ్డుకు మధ్య ఉన్న ఖాళీ స్థలంలో చితి మంటలు పెట్టి దహనసంస్కారాలు నిర్వహిస్తున్నారు. అదేవిధంగా ప్రస్తుతం శ్మశాన వాటిక కోసం కేటాయించిన 30గుంటల స్థలం కొత్తగా నిర్మిస్తున్న ఓ గేటెడ్ కమ్యూనిటీ విల్లాలకు సమీపంలో ఉన్నందున కొందరు రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులు శ్మశాన వాటిక ఏర్పాటు కానివ్వకుండా అడ్డుపడుతున్నట్లు కొందరు ఆరోపిస్తున్నారు.

ఇతర పనులకు శ్మశానవాటిక నిధులు

సుతారిగూడ గ్రామస్తులకు సర్వే నంబర్ 25లో 30గుంటల స్థలం కేటాయిస్తునట్లు అధికారులు ఉత్తర్వులు జారీచేసిన వెంటనే గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ పాలకవర్గం శ్మశానవాటిక అభివృద్ధికి రూ.30లక్షలను కేటాయిస్తూ తీర్మానం చేసింది. కాగా రెవెన్యూ అధికారులు స్థలాన్ని సర్వేచేసి మున్సిపల్ అధికారులకు అప్పగించని కారణంగా కేటాయించిన నిధులు ఇతర అభివృద్ధి పనులకు వాడేశారు. దీంతో గ్రామస్తులకు నిరాశ తప్పలేదు.


రోడ్డు పక్కన నిర్వహిస్తున్న దహన సంస్కారాలు

రోడ్డు పక్కన దహన సంస్కారం ఇబ్బందిగా ఉంది



రోడ్డు పక్కనే దహన సంస్కారాలు చేయడం ఇబ్బదిగా ఉంది. శ్మశానవాటికకు గ్రామస్తులు కొద్ది సంవత్సరాలుగా పాలకుల చుట్టూ తిరుగుతున్నప్పటికీ పట్టించుకోవడం లేదు. ప్రభుత్వం కేటాయించిన స్థలాన్ని సర్వేచేసి అప్పగించడంలో రెవెన్యూ అధికారులు అలసత్వం వహిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి మా సమస్యను పరిష్కరించాలి.

- నాగరాజు సుతారిగూడ

తప్పని ఇబ్బందులు



అధికారుల నిర్లక్ష్యం కారణంగా శ్మశాన వాటిక కోసం కేటాయించిన స్థలం గ్రామస్తులకు అప్పగించడం లేదు. కేటాయించిన స్థలాన్ని సర్వే చేయమని రెవెన్యూ అధికారుల చుట్టూ తిరిగినా ప్రయోజనం చేకూరడం లేదు. రోడ్డుపక్కన మండే చితిమంటలను చూస్తూ వేళ్లేవారు తప్ప మా సమస్య గురించి పట్టించుకునే వారు కరువయ్యారు.

- వెంకటేష్ ముదిరాజ్, సుతారి గూడ

నిర్లక్ష్యం చేస్తే బుగ్గే..

(ఐదో పేజీ తరువాయి)

కిరోసిన్, తారు, గ్రీజ్, పెయింట్, గ్యాస్, నూనెలు, కాగితం, కలప, బొగ్గు, ప్లాస్టిక్, దుస్తులు, గడ్డివాములు వంటివి అగ్ని ప్రమాదాలకు ఇంధనంగా పనిచేయను న్నాయి. అగ్గి రాజుకునే, అలాగే షార్ట్‌సర్క్యూట్‌కు అవకాశం ఉండే ప్రదేశాల్లో మంటలు అంటుకునే వస్తువులేవీ ఉంచొద్దు. ఇళ్లల్లో, దుకాణాల్లో పెట్రోల్, డీజిల్, కిరోసిన్ వంటి మండే ద్రవాలను నిల్వ చేయొద్దు. ఉంచాల్సి వచ్చినా అగ్నిప్రమాదం నుంచి కాపాడుకునే పరికరాలను అందుబాటులో ఉంచాలి. వంట గది విశాలంగా ఉండేలా చూసుకోవాలి. సిలిండర్‌ను గ్యాస్ స్టౌకు దూరంగా ఉంచాలి.

ఏటా వారోత్సవాలు

రెండో ప్రపంచయుద్ధ సమయంలో 1944, ఏప్రిల్ 14న ముంబాయి డాక్‌యార్డ్‌కు మందుగుండు సామగ్రితో ఓ యుద్ధనౌక వచ్చింది. ఆ నౌక నుంచి సామగ్రి దించే సమయంలో జరిగిన అగ్ని ప్రమాదంలో 153మంది అగ్నికి ఆహుతయ్యారు. 386మందికి గాయాలయ్యాయి. మృతుల్లో 66మంది అగ్ని మాపక సిబ్బంది, నౌకలోని 87మంది ఉన్నారు. ఈ భారీ అగ్ని ప్రమాద ఘటనకు గుర్తుగా ఏటా ఏప్రిల్ 14 నుంచి 20వ తేదీ వరకు అగ్నిమాపక వారోత్సవాలను దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్నారు. అగ్నిమాపక అధికారులు ప్రమాదాల నివారణపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. ఎన్ని చర్యలు తీసుకుంటున్నా ఏటా అగ్నిప్రమాదాల్లో కోట్లాది రూపాయల ఆస్తులు బుగ్గిపాలవుతున్నాయి. కొన్నిసార్లు ప్రాణనష్టమూ సంభవిస్తోంది. ఫైర్ సిబ్బంది చేరుకునేలోపే మంటలకు ఆస్తులు బుగ్గవుతున్నాయి. ప్రమాదాల జరగకుండా ముందస్తు జాగ్రత్తల బాధ్యత ప్రజలపై ఉంటే, ప్రమాద తీవ్రతను తగ్గించే బాధ్యత అగ్నిమాపక శాఖది. ఈ నెల 14 నుంచి 20వ తేదీ వరకు రోజూ అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తారు. తొలిరోజు అగ్ని ప్రమాదాల్లో చనిపోయిన వారికి నివాళులర్పించారు. ప్రమాదాలు నివారణపై ఫైర్ సిబ్బంది బస్, రైల్వేస్టేషన్లు, ఇతర జనసమ్మర్థ స్థలాల్లో మాక్ డ్రిల్స్ నిర్వహిస్తారు. అగ్నిప్రమాదాలు జరిగితే ఎలా రక్షించుకోవాలో మాక్ డ్రిల్స్‌తో వివరిస్తారు. ఎల్పీజీ వినియోగంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, నిర్లక్ష్యంతో సంభవించే అగ్నిప్రమాదాలపై ప్రజలను చైతన్యపరుస్తారు. పాఠశాలల, కాలేజీల్లో మాక్ డ్రిల్స్‌తో విద్యార్థులకు వివరిస్తారు. 20న వారోత్సవాల ముగింపు సభలు, సమావేశాలు ఏర్పాటు చేస్తారు.

ప్రజల అప్రమత్తత అవసరం

నివాసాలు, గదుల్లో ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలి. చెత్త కాల్చడం, ధూమపానం, ఆర్పేయకుండా పడేసే వస్తువులతోనే అగ్ని ప్రమాదాలు జరుగుతాయి. షార్ట్ సర్క్యూట్ కాకుండా నాణ్యమైన విద్యుత్ వైర్లే వాడాలి. సర్వీసుపై ఎక్కువ లోడ్ పడకుండా చూసుకోవాలి. విద్యా సంస్థలు, వాణిజ్య సముదాయాలు, ఆస్పత్రులు, భారీ అంతస్తు భవనాల్లో అగ్నిమాపక నిరోధక వ్యవస్థ ఏర్పాటు చేసుకోవాలి. నివాసాలకు దూరంగా ఎల్పీజీ గోదాములను విశాల సముదాయాల్లో నిర్వహించాలి. వాటి సమీపంలో పేలుడు, మండే స్వభావం ఉన్న వస్తువులను ఉంచొద్దు. ఫ్యాక్టరీలు, ఎక్కువ మంది పని చేసే ప్రదేశాల్లో అగ్నిప్రమాద నివారణ వ్యవస్థను పటిష్ఠంగా ఉంచుకోవాలి.

అగ్నిప్రమాదాల నివారణపై అవగాహన కల్పించాలి


వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న స్పీకర్ ప్రసాద్‌కుమార్

వికారాబాద్: అగ్ని ప్రమాదాల నివారణకు ప్రజల్లో అవగాహన కల్పించాలని అసెంబ్లీ స్పీకర్ ప్రసాద్‌కుమార్ అన్నారు. సోమవారం తన క్యాంప్ కార్యాలయంలో అగ్నిమాపక వారోత్సవాల పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ.. ఏప్రిల్ 14 నుంచి 20వరకు నిర్వహించే అగ్నిమాపక వారోత్సవాల్లో ప్రజలంతా అవగాహన కల్పించుకోవాలన్నారు. అంతకు ముందు ఫైర్‌స్టేషన్‌లో అగ్నిమాపక సిబ్బంది అగ్నిప్రమాదాలతో చనిపోయిన అధికారులకు, సిబ్బందికి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో జిల్లా ఫైర్ అధికారి పూర్ణచందర్, స్టేషన్ ఫైర్ ఆఫీసర్ ధనుంజయ స్వామి, సిబ్బంది మల్లేశం, బిక్షపతి, వెంకటయ్యగౌడ్, వాజిద్ పాల్గొన్నారు.

క్రైం కార్నర్

ప్రమాదవశాత్తు కార్మికుడి మృతి

మేడ్చల్ టౌన్, ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి) పని చేస్తుండగా ప్రమాదవశాత్తు క్రషర్‌లో పడి ఓ కార్మికుడు మృతి చెందిన ఘటన మేడ్చల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. పోలీస్‌స్టేషన్ పరిధిలోని గిర్మాపూర్ రోటో సిలికాన్ క్రషర్ మిషిన్‌లో ఆపరేటర్‌గా పనిచేసే మధ్యప్రదేశ్‌కు చెందిన మనీష్(27) సోమవారం ఉదయం క్రషర్ ఆపరేట్ చేస్తుండగా ప్రమాదవశాత్తు క్రషర్‌లో పడటంతో అక్కడికక్కడే మృతిచెందాడు. క్రషర్ నిర్వాహకులు పోలీసులకు సమాచారం ఇవ్వటంతో ఘటనాస్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమితం గాంధీ మార్చురీకి తరలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

విద్యుత్ షార్ట్‌సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధం

పెద్దేముల్, ఏప్రిల్ 14(ఆంధ్రజ్యోతి): విద్యుత్ షార్ట్‌సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధమైన ఘటన మండలంలోని గాజీపూర్ గ్రామంలో సోమవారం ఉదయం జరిగింది. బాధితుడు, గ్రామస్థులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. మండలంలోని గాజీపూర్ గ్రామానికి చెందిన సరగళ్ళ శ్రీనివాస్ అనే యువకుడు ఫొటోగ్రఫీ చేసుకుంటూ స్వయం ఉపాధిపొందుతున్నాడు. ఇంట్లోనే ఉంటూ ఫొటోగ్రఫీకి అవసరమైన పనులు చేసుకుంటున్నాడు. అయితే సోమవారం ఉదయం ఇంట్లో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కావడంతో ఇల్లు కొంతమేర దగ్ధమైంది. వివాహాది శుభకార్యాల్లో ఫొటోలు, వీడియోలు తీసిన అనంతరం ఎడిటింగ్ వంటివి చేసుకునేందుకు ఏర్పాటు చేసుకున్న రెండు కంప్యూటర్లు, ఫ్రిజ్, టీవీ, ఇంట్లో సామగ్రి దగ్ధమయ్యాయి. దీంతో సుమారు రూ.లక్ష వరకు నష్టం వాటిల్లిందని బాధితుడు శ్రీనివాస్ తెలిపాడు. కంప్యూటర్లు, ఇతర సామగ్రి దగ్ధం కావడంతో తనకు ఉపాధి పోయిందని ఆవేదన వ్యక్తం చేశాడు. ప్రభుత్వం తనను ఆదుకోవాలని కోరాడు.

రాజ్యాంగ పరిరక్షణకు ఉద్యమించాలి



ర్యాలీ నిర్వహిస్తున్న కాంగ్రెస్ నాయకులు

ఘట్‌కేసర్, ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి): రాజ్యాంగ పరిరక్షణకు ప్రతీఒక్కరు ఉద్యమించాలని కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ నియోజకవర్గ ఇన్‌చార్జి తోటకూర వజ్రేష్ యాదవ్ అన్నారు. ఘట్‌కేసర్‌లో సోమవారం కాంగ్రెస్ పార్టీ చేపట్టిన జైబాపు, జైభీమ్, జైసంవిధాన్ కార్యక్రమం సందర్భంగా ఎదులాబాద్ రోడ్డులో గల అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి అక్కడి నుంచి మున్సిపల్ కార్యాలయం వద్ద గల మహాత్మాగాంధీ విగ్రహం వరకు భారీర్యాలీ నిర్వహించారు. రాజ్యాంగానికి తూట్లు పొడిచేందుకు బీజేపీ చేస్తున్న కుట్రలను తిప్పికొట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో మహేష్ గౌడ్, మున్సిపాలిటీ అధ్యక్షుడు ఎం ముత్యాలు యాదవ్, రాధాకృష్ణ, ముల్లి పావని, వెంకటేష్, అంజిరెడ్డి, పారుక్, ఖయ్యూం పాల్గొన్నారు.

బషీరాబాద్: అంబేడ్కర్ రచించిన రాజ్యాంగంపై బీజేపీ చేస్తున్న కుట్రలను ప్రజలు తిప్పి కొట్టాలని బషీరాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కలాల్ నర్సింహులుగౌడ్, మాజీ వైస్ఎంపీపీ ఎస్. వెంకటేష్ అన్నారు. మండలంలోని కొత్లాపూర్, మైల్వార్, మైల్వార్ తండా, కంసాన్‌పల్లి(బి) తదితర గ్రామాల్లో సోమవారం జై భీం, జై బాపు, జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా పాదయాత్ర నిర్వహించారు.

సీసీ కెమెరాల ఏర్పాటుకు విరాళం


ఎస్ఐకి విరాళాన్ని అందజేస్తున్న కాంగ్రెస్ సీనియర్ నాయకులు

యాలాల, ఏప్రిల్ 14, (ఆంధ్రజ్యోతి): గ్రామంలో సీసీకెమెరాను ఏర్పాటు చేయాలని యాలాల మండల కాంగ్రెస్ నాయకులు చెన్నారం అనిల్‌కుమార్ యాలాల ఎస్ఐ గిరికి సోమవారం రూ.24వేల నగదును అందజేశారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ యాలాల మండల అధ్యక్షుడు భీమయ్య, చెన్నారం మాజీ సర్పంచ్ మల్లయ్య, మలప్ప, నర్సింహులు, జగదీష్ పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

కులకచర్ల, ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రానికి చెందిన ఉపాధ్యాయుడు గుడాల వెంకటేశ్ భార్య శ్రీలత (35) గత శనివారం అనారోగ్యంతో మృతి చెందింది. సోమవారం పరిగి మాజీ ఎమ్మెల్యే మహేశ్‌రెడ్డి ఆయన ఇంటికి వెళ్లి కుటుంబాన్ని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పీరంపల్లి రాజు, కృష్ణయ్యగౌడ్, వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ప్రభుత్వ పాఠశాల వార్షికోత్సవం


పాఠశాల వార్షికోత్సవంలో పాల్గొన్న ఎంఈవోలు, నాయకులు

మోమిన్‌పేట్, ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ఎన్కతలలోని ప్రభుత్వ పాఠశాలలో వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శంకర్‌పల్లి, మోమిన్‌పేట్ ఎంఈవోలు అక్బర్, మల్లేశం, మోమిన్‌పేట్ సొసైటీ చైర్మన్ విష్ణువర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో మర్పల్లి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పి.శ్రీకాంత్‌గౌడ్, ఎస్ఐ అరవింద్, మైపాల్‌రెడ్డి, నారాయణరెడ్డి పాల్గొన్నారు.

మాజీ చైర్మన్ సతీమణికి ఎమ్మెల్యే నివాళి

తాండూరు రూరల్, ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ఎల్మకన్నె పీఏసీఎస్ మాజీ చైర్మన్ నారాయణగౌడ్ సతీమణి, సంగెంకలాన్ మాజీ సర్పంచ్ మేఘనాథ్‌గౌడ్ తల్లి బకుళావతి అనారోగ్యంతో మృతి చెందిన విషయం విధితమే. విషయం తెలుసుకున్న తాండూరు ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి పట్టణంలోని నారాయణగౌడ్ నివాసానికి చేరుకుని బకుళాదేవి భౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే పరామర్శించారు. ఎమ్మెల్యే వెంట జిల్లా డీసీసీబీ వైస్ చైర్మన్ రవీందర్‌గౌడ్ తదితరులున్నారు.

రేపు జాబ్‌మేళా

కొడంగల్ రూరల్, ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రేపు(బుధవారం) జాబ్‌మేళా నిర్వహించనున్నట్లు ప్రిన్సిపాల్ శ్రీనివాస్‌రెడ్డి సోమవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఫాక్స్ కాన్ కంపెనీకి చెందిన ఐ ఫోన్ మొబైల్ అసెంబ్లింగ్ ఆపరేటర్ ఉద్యోగాలకు ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు తెలిపారు. విద్యార్థులు వినియోగించుకోవాలని సూచించారు.